మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలి

ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విమల

విశాలాంధ్ర - పెందుర్తి: దేశంలో మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడేందుకు మహిళలందరూ సిద్ధపడాలని ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అత్తిలి విమల పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సుజాత నగర్, గిరిప్రసాద్ నగర్-2లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విమల జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో లౌకికవాదాన్ని కాపాడు కుంటూ, బీజేపీ ప్రభుత్వ రాష్ట్రాల్లో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలపై గళమెత్తాలన్నారు. అక్కడి ప్రభుత్వాలు నైతిక బాధ్యతవహిస్తూ నిందితుల పట్ల రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎం.ఏ. బేగం, జిల్లా నాయకులు వి.లక్ష్మి, వనజ, పెందుర్తి నియోజక వర్గం నాయకులు అన్నపూర్ణ, అరుణ పాల్గొన్నారు.

మహిళలకు పురుషులతో సమానంగా వేతనాలు ఇవ్వాలి

డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జేవీ ప్రభాకర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహిళలకు పురుషులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, స్త్రీ లకు సమానత్వం కావాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జేవి ప్రభాకర్‌రావు అన్నారు. అంబేద్కర్ భవన్ మహిళా విభాగం, దళిత హక్కుల పోరాట సమితి సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని జీవీఎంసీ పారిశుధ్య మహిళా కార్మికులకు "మూవింగ్ మైండ్స్ ఇండియా సంస్థ" ద్వారా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేవీ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ఆమోదించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ త్రివేణి, అంబేద్కర్ భవన అధ్యక్షులు బొడ్డు కళ్యాణరావు, అంబేద్కర్ భవన మహిళా అధ్యక్షురాలు రాజా సరస్వతి, న్యాయవాది రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

కోరెడ్ల రమాప్రభకు మద్దతుగా సీపీఐ ప్రచారం

విశాలాంధ్ర - కె.కోటపాడు: ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజక వర్గం ఎమ్మెల్సీ పీడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ కోరెడ్ల రమాప్రభను గెలిపించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు పట్టభద్రులను కోరారు. బుధవారం మండలంలోని సూది వలస, మర్రివలస, పాతవలస, శృంగవరం, గొట్లాం గ్రామాల్లో ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గొర్లే దేవుడుబాబు, రెడ్డి అప్పలనాయుడు, ఎల్లాకు రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక శ్రేయస్సే ముఖ్యం

విశాలాంధ్ర - మల్కాపురం: హిందూస్తాన్ షిప్‌యార్డ్ కాలనీలో కార్మికులు ఉండే నివాసాలను ఆధునీకరణ చేసి బుధవారం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ హేమంత్ ఖత్రి, డైరెక్టర్ కార్పొరేటర్ ప్లానింగ్ జేపీ గుప్త హాజరై మాట్లాడారు. మహిళా దినోత్సవం రోజున కార్మికుల కుటుంబాలకు ఆధునీకరణ చేసిన ఇళ్లను అప్పగించడం చాలా ఆనందంగా ఉన్నదని అన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు చైర్మన్‌కు, ఉన్నతా ధికారులకు, గుర్తింపు యూని యన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షిప్ యార్డ్ ఉన్నతాధికారులు, గుర్తింపు యూనియన్ నాయకులు, ఉద్యోగులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

45 టన్నుల ఇసుక సీజ్

విశాలాంధ్ర - పద్మనాభం: మండలంలోని పాండ్రంగి పంచాయతీ పాత సామ య్యవలస గ్రామ పరిధిలో గోస్తనీ నది ఒడ్డున ఎడ్లబండ్ల ద్వారా రవాణా చేయుటకు అక్రమంగా ఇసుక తవ్వి నిల్వ చేసిన సుమారు 45 టన్నుల ఇసుకను బుధవారం అధికారులు సీజ్ చేశారు. ఇసుక అక్రమంగా తవ్విన వారిని గుర్తించి తహశీల్దారు వద్ద బైండోవర్ చేయుటకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు. ఈ దాడుల్లో ఎస్‌ఈబీ సీఐ వి.రామకృష్ణ, గ్రామ రెవెన్యూ అధికారి కోడూరి అప్పారావు, మైన్స్ అండ్ జువాలజీ డిపార్ట్మెంట్ టెక్నికల్ అసిస్టెంట్ షైక్ సుభాని, సంబంధిత సిబ్బంది ఎస్.మధు, డి.రమేష్, రెవెన్యూ సిబ్బంది, వీఆర్‌ఏలు రాజు, తాతయ్యలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలోని పినకోట పంచాయతీ వాజంగి, గుమ్మంతి గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను వైసీపీ మండల సర్పంచ్ ఫోరమ్ కార్యదర్శి, పినకోట పంచాయతీ సర్పంచ్ శిరగం గణేష్, వార్డు మెంబర్ జి.జమ్ములు, సచివాలయం కన్వీనర్‌లు పాంగి కోటేశ్వరరావు, సంపంగి శ్రీనివాస్‌లతో కలిసి పర్యటించారు. అనంతరం ఐటీడీఏ - ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీర్ శాఖ ఆధ్వర్యంలో సీసీడీపీ ద్వారా రూ.25 లక్షలతో వాజంగి, గుమ్మంతి గ్రామాల్లో అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గుమ్మంతి గ్రామంలో అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించగా సెంటర్ మూసి ఉండటంతో స్థానిక గిరిజనులు అంగన్వాడీ సిబ్బంది నెలలో సరిపడ పౌష్టికహారం అందిచడం లేదని మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్‌లు పాంగి కోటేశ్వరరావు, సంపంగి శ్రీనివాస్, వార్డు మెంబర్ గెమ్మెల జమ్ములు, గృహ సారదులు, వలంటీర్లు వంతాల చంటి, రోడ్డు కాంట్రాక్టర్ దసరథ్, రామి రెడ్డి, కించా చిన్నలమ్మ, సిదరి చుక్కయ్య పాల్గొన్నారు.

22న అప్పన్న ఉడుపురాట



విశాలాంధ్ర - సింహాచలం: సింహగిరిపై తెలుగు సంవత్సరాది (ఉగాది) సంబరాలకు ఏర్పాట్లు చేస్తున్నట్టు కార్యనిర్వహణాధికారి వి.త్రినాథరావు, వైదిక పెద్దలు పేర్కొన్నారు. తొలుత స్వామివారి నిత్య కల్యాణమండపంలో పంచాంగ శ్రవణం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఏప్రియల్ 1 నుండి ఏప్రిల్ 7వ తేదీ వరకు జరుగనున్న స్వామివారి వార్షిక తిరు కల్యాణఉత్సవాలకు ఉడుపురాట (పెళ్లిరాట) కార్యక్రమం జరుగనున్నట్లు ఆలయ వైదిక పెద్దలు తెలిపారు. 2న, రథోత్సవం, వార్షిక తిరుకళ్యాణం, ఏప్రిల్ 23న చందనయాత్ర(నిజరూప దర్శనం) వుంటుందన్నారు. తెలుగు సంవత్సరాది శోభకృత్ నామసంవత్సరం ఉదయం పెరుమాళ్లకు విశేష అర్చన, ఉగాదిపచ్చడి నివేదన, మంగళాశాసనము జరుగుతుందన్నారు.

విద్యార్థుల సంరక్షణలో లోపాలుంటే ఉపేక్షించను

ఐటీడీఏ పీఓ రోణంకి గోపాలక్రిష్ణ

విశాలాంధ్ర - పాడేరు: విద్యార్థుల సంరక్షణలో లోపాలుంటే ఉపేక్షించనని ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలక్రిష్ణ హెచ్చరించారు. మంగళవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఐటీడీఏ పరిధిలోని అల్లూరి సీతారామరాజు జిల్లా, అనకాపల్లి జిల్లా లో ఉన్న వసతి గృహాలు, పోస్టుమెట్రిక్ హాస్టల్స్ హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌డబ్ల్యూఓల విధులను, బాధ్యతలను స్పష్టంగా వివరించారు. నిర్వహించ వలసిన రిజిష్టర్లను వివరించి సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. హెచ్ డబ్ల్యూఓలు ప్రధానోపాధ్యాయుని పరిధిలో విధులు నిర్వహించాలన్నారు. విధులపట్ల బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ఏటీడబ్ల్యూఓలు ఎల్.రజని, కె.వి.రమణ, సూపరిండింట్ శ్రీనివాసరెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపిద్దాం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని పలు గ్రామాల్లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం చిన్నగుమ్ములూరు గ్రామంలో జెడ్పీటీసీ కాకర దేవి, పెనుగొల్లు గ్రామంలో ఎంపీపీ కోన లోవ లక్ష్మి, యస్. రాయవరం, సైతారుపేట, జె. వి. పా లెం తదితర గ్రామాల్లో మండల వైసీపీ కన్వీనర్ కొణతాల శ్రీనివాసరావు, తిమ్మాపురం గ్రామంలో సర్పంచ్ కర్రి సత్య నారాయణలు ఓటర్ల వద్దకు వెళ్లి వైసీపీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎంపిటిసి బైపా శ్రీనువాసురావు పాల్గొన్నారు.

కొమ్మాది: జీవీఎంసీ జోన్2 మధురవాడ 7వ వార్డు కళానగర్‌లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని కోరుతూ నాయకులు ప్రచారం చేపట్టారు. సీఎం జగన్

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపారని అన్నారు. విశాఖపట్నం, భీమిలి తదితర ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని తెలుపుతూ సీతంరాజు సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, మహిళా అధ్యక్షురాలు సి.హెచ్. రజని, నాయకులు పిళ్లా సూరిబాబు, పోతిన అచ్చియ్యపాత్రుడు, జగుపిల్లి నరేష్, బి.వి.రమణ, పిళ్లా సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగూడ: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైసీపీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని కోరుతూ గుంటసీమ పంచాయతీ యువ సర్పంచ్ గుమ్మ నాగేశ్వరరావు రంగెల్లి సింగ్, గుంటసీమ పంచాయతీలో ప్రచారం చేపట్టి మొదటి ప్రాధాన్యత ఓటు సీతంరాజు సుధాకర్‌కు వేయాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో ఆయా పంచా యతీల కన్వీనర్లు సంజీవ్ రాంబాబులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - అనకాపల్లి: అనకాపల్లి జిల్లా వైసీపీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మహిళలను గౌరవప్రదంగా చూసే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఒకరేనని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనేక పథకాలను రూపొందించారని చెప్పారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా వైయస్ఆర్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈర్ల అనురాధ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మహిళలకు అన్ని రంగాలలో పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఎంపీ సత్యవతమ్మ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా ఆర్థిక, రాజకీయ సమానత్వం కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు.

గాజువాక సిటీ: శ్రీ గురు సాయి కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని, తల్లిగా, భార్యగా, కోడలిగా, అత్తగా, గృహిణిగా ఇలా ఎన్నో విభిన్నమైన పాత్రలు పోషిస్తూ... పురుషుల అభివృద్ధికి ఎన్నో విధాలుగా వెనకనుండి నడిపించడమే కాకుండా అధికారులుగా, రాజకీయ నాయకులుగా కూడా రాణిస్తున్నారన్నారు. సమాజాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని కొనియాడారు. వి.భాస్కరరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో డి.కృష్ణవేణి, పి.రమాదేవి, యమ్.వాణీశ్రీ, పి.భారతి, డి.పద్మ, ఎం.వనజ, యస్.పద్మావతి, యం.వెంకట రత్నం, వి.అనిత తదితరులను సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాఘవరాజు, జగ్గారావు, ప్రభాకర్, హరనాథ్, ఆనందరావు, వివి గిరి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గీతం ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. ప్రముఖ గైనకాలజిస్ట్ హెర్ క్లీనిక్ డాక్టర్ ఎమ్.ఎన్.వి.పల్లవి మాట్లాడుతూ గృహిణిగా, పారిశ్రామిక వేత్తగా, శాస్త్ర వేత్తగా, అధ్యాపకు రాలుగా మహిళలు బహుముఖ ప్రజ్ఞను కనబరుస్తున్నారని పేర్కొన్నారు. గీతం మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) ప్రోవైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ బి.గీతాంజలి మాట్లాడుతూ తనపై తన మాతృమూర్తి ప్రభావం ఎంతగానో ఉందని, జీవితంలో ప్రతి దశలోను ఆమె వెన్నంటి ప్రోత్సహించారని తెలిపారు. కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, యువ వైజాగ్ ఫౌండర్ డి.శిల్పాంజలి, గీతం మహిళా సాధికారిక విభాగం ఛైర్‌పర్సన్ డాక్టర్ మాధురి ఖాశీ, వివిధ కళాశాల డీన్‌లు, అధ్యాపకులు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవ సందర్భంగా కల్పానా చావ్లా అవార్డును సిఎస్‌ఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ శిరీష, కాధాంబిని బోస్ అవార్డు స్కూల్ ఆఫ్ లా డీన్ ప్రొఫెసర్ వి.అనితారావు, కమలా సోహని అవార్డు గీతం దంత వైద్యకళాశాల శ్రీమతి పైడరాజు, డొక్కా సీతమ్మ అవార్డు జిమ్‌సర్ కళాశా ప్రిన్సిపాల్ జ్యోతి పద్మజ కు అవార్డులను అందజేశారు.

ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళ్యాణ మండపంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను బుధవారం మండల గిరిజన మహిళ సంఘం ఐద్వా మండల అధ్యక్షురాలు సీసా విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా కార్యదర్శి వి.విజయ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్వర్గస్తులైన కిముడు దేవి ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహిళల చట్టాలు గిరిజన ప్రాంతంలో స్పష్టంగా అమలు కోసం మహిళలను చైతన్య పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన మహిళ సంఘం ఐద్వా సంఘం కమిటీ సభ్యురాలు సోనియా ఈశ్వరి, మండల వైస్ ఎంపీపీ పాటుబోయి సత్య నారాయణ, గిరిజన సంఘం మండల కార్యదర్శి ఎంఎం శ్రీను, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాంగి భీమరాజు, మండల విద్యుత్ కార్మికుల సంఘం కమిటీ సభ్యుడు కిముడు సత్తిబాబు, గిరిజన మహిళలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆనందపురం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పేకేరులో ఘనంగా నిర్వహించారు. విశాఖ దిశ పోలీస్ స్టేషన్, వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విశాఖపట్నం దిశా పోలీస్ స్టేషన్ కౌన్సిలింగ్ అధికారి మాధవి గణపతి మాట్లాడుతూ మహిళలకు విద్యా పరంగా, ఆర్థిక పరంగా పలు సదుపాయాలు కల్పించారని చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామ సర్పంచ్ కర్రి దేవి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళలకు కేటాయించడం మహిళా సాధికారతకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో భాగంగా పిల్లలకు, మహిళలకు స్కూలు బుక్స్, పౌష్టికాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, యూటీఎఫ్ నాయకులు ఉప్పాడ రాము, ప్రోగ్రాం ఇంచార్జ్ కర్రోతుదుర్గ రాజు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి.సత్యనారాయణ, యాని మేటర్ యు.మాత, 150 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

యలమంచిలి రూరల్: పట్టణ, గ్రామీణంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా యలమంచిలి మండలం లైన్ కొత్తూరులో గల గ్రామీణ స్త్రీ సమాఖ్య భవనంలో వెలుగు ఏపీఎం రాణి ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల స్త్రీలకు ముగ్గుల పోటీలు, ఆటల, పాటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులుగా యలమంచిలి న్యాయస్థాన ప్యానెల్ కమిటీ సభ్యులు కె.దుర్గా ప్రసాద్, కె.అప్పలస్వామి నాయుడు, టి.నూకరాజు, న్యాయస్థాన సిబ్బంది నిర్మల హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో ముందుకు సాగినప్పుడే సమాజం మరింత ప్రగతి పథంలో కొనసాగుతుందన్నారు. అనంతరం కోర్టులో విధులు నిర్వహిస్తున్న నిర్మలకు శాలువా, పూల బొకే అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెలుగు కార్యాలయ సిబ్బంది తాతబాబు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించి ఆదర్శంగా నిలవాలని కొయ్యూరు సీఐ అల్లు స్వామి నాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని బంగారంపేట గ్రామంలో ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు కొయ్యూరు సిఐ స్వామి నాయుడు ముఖ్య అతిథిగా

హాజరయ్యారు. ఈ సంద ర్భంగా మహిళల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బాని సత్వ సంకెళ్లు తెంచేందుకు ఎందరో నారీమణులు పోరా టం చేసి సాధించిన హక్కుల దినం మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా అవతరించిం దన్నారు. పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ రాణిస్తూ కుటుంబాలను కూడా చక్కదిద్దు కోవాల్సిన బాధ్యత మహిళలపై ఉందని సీపీఐ అల్లూరు జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యవాణి, ఎస్ఐ రాజారావు, లోకేష్‌కుమార్, మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు కొండమ్మ, వరలక్ష్మి, సీపీఐ నేతలు దేవుడు, నానాజీ భాజాప నేత చంద్రరావు తదితర పలువురు పాల్గొన్నారు.

గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 91వ వార్డు పాత గోపాలపట్నంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు పాల్గొని కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 480, 481 సచివాలయాల పరిధిలోగల పాత గోపాలపట్నం, సింహాద్రి, శేషాద్రి, వెంకటాద్రి అపార్ట్మెంట్లలో ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలిసి మార్చి 13న జరగబోవు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్ఆర్పిపి బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాస రావు, 92వ వార్డు అధ్యక్షులు జి అప్పలస్వామి నాయుడు, 91వ వార్డు ఎమ్మెల్సీ ఎలక్షన్ ఇంచార్జ్

చుక్క అప్పలస్వామి రెడ్డి, 92వ వార్డు ఎమ్మెల్సీ ఎలక్షన్ ఇంఛార్జి కంపర కోటీశ్వరరావు, పిఎస్ రాజు, కన్వీనర్లు ఓ.అప్పలరాజు, బల్లంకి వెంకటరావు, ఉష, వసుపురెడ్డి రమణ, బలరాం, భారతి, ఆర్పీలు జ్యోతి, నాగేంద్ర మణి, శంకరమ్మ, హెచ్‌ఆర్పీ లావణ్య, నీలాపు శ్రీనివాసరెడ్డి, కుమారి, నరసయ్యమ్మ, కనకరాజు, గొద్దు నాగరాజు, రాము, నరసింహమూర్తి, రమణ, వేణమ్మ, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆధునిక మహిళే చరిత్రను మార్చుతుంది

ఏఐఎస్ఎఫ్ సదస్సులో వక్తలు

విశాలాంధ్ర - విశాఖ: ఆధునిక మహిళ ప్రపంచ చరిత్ర గమనాన్ని సమూలంగా మార్చుతుందని కామ్రేడ్ వై.విజయ్ కుమార్ మార్క్సిస్టు అధ్యయన కేంద్రం (స్టడీ సర్కిల్) నిర్వాహకులు డాక్టర్ సీఎస్ క్షేత్రపాల్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నగరంలోని జైల్ రోడ్డులో ఉన్న ఎస్సీ బాలికల హాస్టల్‌లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) విశాఖ జిల్లా మహిళా కన్వీనర్ సీహెచ్ భాగ్యశ్రీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలు విద్యావంతులైనప్పుడే సమాజంలో మార్పు వస్తుందని పేర్కొన్నారు. మహిళల హక్కుల సాధనకు నడుంబిగించి పని చేసిన క్లారా జట్కిన్, మహిళల విద్య కోసం పాటుపడిన సావిత్రిబాయి పూలే, వీరనారి ఝాన్సీ లక్ష్మీభాయి, మదర్ థెరిసావంటి వారి జీవితాలను ఆదర్శంగా తీసుకుని పురుషాధిక్య సమాజంలోని రుగ్మతలపై పోరాటం చేయాల్సి ఉందని పేర్కొన్నారు. సమాజంలో సగ భాగమైన మహిళలు తమ హక్కుల సాధనకు ఐక్యమై పోరు సాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు, హాస్టల్ వార్డెన్ ఎస్.అన్నపూర్ణ, కె.అనిత, జి.ప్రీతి పాల్గొన్నారు.

దళిత యువకుడు హత్య కేసులో అసలైన నిందితులను తప్పించారు

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని వి యల్ పురం గ్రామానికి చెందిన దళిత యువకుడు వడ్లమూరి నాగేంద్ర హత్య కేసులో పోలీసులు సమగ్ర విచారణ జరపకుండా, అసలైన హంతకులను కేసు నుండి తప్పించారని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. నాగేంద్ర హత్య కేసు కు సంబంధించి డిఎస్పి కే ప్రవీణ్ కుమార్ విలేకరుల సమావేశంలో వెల్లడించిన వివరాలు విన్న దళిత నాయకులంతా ఒక్కసారిగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు బోడపాటి అప్పారావు మాట్లాడుతూ మొదటి నుంచి ఊహించి నట్లుగా కేసులో అనుమానించిన వారిలో ఒకరిని మినహా మిగిలిన వారిని పోలీసులు తప్పించినట్లు ఆరోపించారు. కేసు పక్క దారి పడుతుందని దళిత సంఘాల నాయకులు ఊహించినదే జరిగిందని ఆరోపించారు. కేసులో ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు, అరెస్టు చేయాల్సిన వాళ్ళు ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించగా ప్రస్తుతానికి ఇంతే, తరువాత విచారణ లో తేలుతుందని అనడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పెదపాటి మేఘరంజన్, దిలీప్, బందుల సుబ్బలక్ష్మి , వల్లా విలియం కేరి, దుర్గారావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరుగుల మోషే, విశాఖ జిల్లా అధ్యక్షులు డొక్కా అజయ్ బాబు, నక్కపల్లి మండల అధ్యక్షులు సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ పెదపూడి గవరయ్య, పేట ఎమ్మార్పీఎస్ నాయకులు గంపల చినరాజు, ముంజులూరి దుర్గాప్రసాద్, ఏడిద సురేష్, కుందూరు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గూడ పంచాయతీలో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలోని గూడ పంచాయితీ కేంద్రంలో బుధవారం అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పర్యటించారు. గ్రామంలో గిరిజనులను ఆప్యాయతంగా పలకరించి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం వైసీపీ అనుబంధ సంఘాల వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు ఒంటుబు శామ్యూల్ ఆరోగ్యం బాగోలేక ఇంట్లో విశ్రాంతి పొందుతున్న విషయం తెలుసుకుని వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బత్తిరి రవిప్రసాద్, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు జి.దిలీఫ్, వైసీపీ మండల కో-కన్వీనర్ కోటిబాబు, నాయకులు వల్లంగి సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర - నర్సీపట్నం: నర్సీపట్నం షిరిడిసాయి సేవా సమాజ్, విశాఖ శంకర్ ఫౌండేషన్ సంయుక్తంగా బుధవారం నర్సీపట్నం షిరిడి సాయి మందిరంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ మద్దు వెంకటరమణ ప్రారంభించారు. 150 మంది రోగులకు శంకర్ ఫౌండేషన్ వైద్యులు పరీక్షలు నిర్వహించారు. 40 మంది రోగులకు ఆపరేషన్లు అవసరమని గుర్తించి, వారిని విశాఖలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వైద్యశాస్త్రం ఎంతో ఆధునీకరించబడిందని, ముఖ్యంగా కంటి వైద్యం విషయంలో ఎవరూ అశ్రద్ధ చేయకూడదన్నారు. గత 20 సంవత్సరాలుగా శంకర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. షిరిడి సాయి సేవా సమాజ్ అధ్యక్షుడు కర్రి రాంగోపాల్ మాట్లాడుతూ కంటి వెలుగు పథకం ద్వారా షిరిడి సాయి సేవా సమాజ్, శంకర్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవా సమాజ్ కార్యదర్శి వి.రామ చంద్ర రాజు, కోశాధికారి లంక ఈశ్వరరావు, ఉపాధ్యక్షుడు పోతుల సత్తిబాబు, సంయుక్త కార్యదర్శి నంబూరి సత్తిబాబు, కమిటీ సభ్యులు ఎల్ఐసి వెంకటేశ్వరరావు, కర్రి దుర్గాప్రసాద్, మీసాల సత్య నారాయణ, మంతిన రమణారావు, కే.శ్రీనివాసరావు, త్రినాధరావు, రామారావు, అర్చకులు రాజేష్, శంకర్ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ ఎం.అరుణ్ కుమార్, డాక్టర్ వరహాలు, విజయ పాల్గొన్నారు.

దారాలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - నాతవరం: నాతవరం గ్రామంలో శ్రీదారాలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం పైల వారి, ముమ్మల వారి కుటుంబాల ఆధ్వర్యంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

నా పేరు **దోనపాత్రుని శివ.** వమ్మవరం గ్రామం, నేను వమ్మవరం నుండి పెనుగొల్లు వరకు 2 వీలర్‌పైన అక్కడి నుండి యలమంచిలి ఆటోపైన వెళ్తుండగా తే.05-03-2023వ అనగా ఆదివారం నా పాస్‌పోర్టు (L7708804) బ్యాగుతోపాటు పోయినది. ఎవరికైనా దొరికినయెడల ఈ కింది ఫోన్ నెం. **7989411794**నకు ఫోన్ చేసి తెలియజేయగలరని ప్రార్థిస్తున్నాను.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర - సీలేరు: జికేవీధి మండలం సీలేరులో ఏర్పాటు చేసిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ పరిశీలించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఉన్నాయా..? లేదా అని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు తనను నోడల్ ఆఫీసర్‌గా నియమించారన్నారు. సీలేరులో పోలింగ్ బూత్ ఏర్పాట్లు సక్రమంగానే ఉన్నాయన్నారు. ఓటర్లు వచ్చే పోయే మార్గాలను కాస్త మార్పు చేయాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, ఎక్కడ ఏర్పాటు చేయాలి, అలాగే పోలింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లపై తమ రూట్ ఆఫీసర్లు జికేవీధి తహశీల్దార్లలతో కలిసి చర్చించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధికార్లు రాములు, టి.చాణిక్యరావు ఎల్.రాములు, జికేవీధి తహశీల్దార్ రాజ్‌కుమార్, ఆర్.మహదేవ్, కార్యదర్శిలు వెంకటరావు శ్రీనివాస్ సచివాలయ సిబ్బంది కుసుమ రేవతి తదితరులు పాల్గొన్నారు.

మినీ ఆర్టీసి డిపో ఏర్పాటుకు స్థల పరిశీలన:

సీలేరులో ప్రతిపాదిత మినీ ఆర్టీసి డిపో ఏర్పాటుకు రెవెన్యూ అధికారులు సేకరించిన స్థలాన్ని సబ్ కలెక్టర్ అభిషేక్ పరిశీలించారు. సీలేరులో ఆర్టీసి మినీ డిపో ఏర్పాటు కోసం జికేవీధి రెవెన్యూ అధికార్లు, స్థానిక గ్యాస్ గోదాము వద్ద ఉన్న

ఏపి జెన్‌కోకు చెందిన ఖాళీ ప్రదేశాన్ని సర్వే చేశారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ స్వయంగా ఆ ప్రదేశాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా కొత్తగా ఏర్పడిన నేపధ్యంలో సీలేరులో శాటిలైట్ మినీ డిపో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, దీని కోసం 3 నుంచి 5 ఎకరాల స్థలం ఏర్పాటు చేయాలని ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ అధికార్లు ఒక లేఖలో కోరారన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ టి.చాణిక్యరావు, ఎన్ఆర్‌జిఎస్ ఏపిఒ ఎల్.రాములు, ఆర్ఐ మహదేవ్, కార్యదర్శి వెంకటరావు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కుసుమ, వీఆర్వో శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన ఎంఈఓ సస్పెండ్

విశాలాంధ్ర - ఆనందపురం: ఎమ్మెల్సీ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన మండల విద్యా శాఖాధికారిణి ఎస్ఎస్ పద్మావతిని సస్పెండ్ చేశారు. గత నెల 28న ఆనందపురం ఢిల్లీ పబ్లిక్ పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశం అని పిలిచి పట్టభద్రుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని సమావేశంలో తెలిపారు.

ఈ మేరకు ఉపాధ్యాయ సంఘాలు, పలు ప్రజా సం ఘాలు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలక్టరు ఎంఈఓను సస్పెన్షన్ చేస్తూ ప్రకటన జారీ అయినట్లు పలు ప్రజా సంఘ నాయకులు తెలిపారు. ఎం ఎల్ సి ఎన్నికల నేపద్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ నిబం ధనలను అనుసరించి ప్రభుత్వ ఉద్యోగులు విధులు నిర్వహి ంచాలని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున తెలిపారు.

ఎంపీ దృష్టికి పంచాయతీ సమస్యలు
- సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ

విశాలాంధ్ర - హుకుంపేట: అరుకు ఎంపీ గొడ్డేటి మాధవిని హుకుంపేట సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ పాడేరులోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ నేపథ్యంలో మహిళదినోత్సవం సందర్భంగా ఆమెకు పుష్పగుచ్చం అందించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. హుకుంపేట పంచాయితీ సమస్యలపై వినతి అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాంగి అనిల్, గడ్డంగి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నాటు కోళ్ళ దొంగ అరెస్ట్

విశాలాంధ్ర-దేవరాపల్లి: మండలంలో తిమిరాం గ్రామానికి చెందిన గుంపాన శ్రీను,కురం దాసు అప్పలనాయుడు, యలమంచిలి దేముడు గల ముగ్గురు వ్యక్తులకు చెందిన పశువుల పాకల్లో ఉన్నటువంటి సుమారు 19 నాటు కోళ్ళను గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి 10:గం సమయంలో దొంగిలించడం జరిగింది. అయితే బుధవారం ఉదయం ఈ ముగ్గురు వ్యక్తులు దేవరాపల్లి పోలీసు స్టేషన్ కు ఫిర్యాదు చేసారు. వెంటనే స్పందించిన ఎస్సై దాసరి నాగేంద్ర కేసు నమోదు చేసిన రెండు గంటల సమయంలో కొళ్ళు దొంగిలించిన బండి కొండబి(38), బండి సతీష్ (26), తాడి స్వామి (28) ముగ్గురుని పట్టుకొని 19 కోళ్ళను రికవరీ చేసి బాధితులకు అప్పగించి, దొంగిలించిన ముగ్గురుపై కేసు నమోదు చేసారు.

ఆడారి ఆనంద్‌కు ఏపీఎంఎస్ఎండీసీ చైర్మన్ పదవి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఏపీ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఎంఎస్ఎం డీసీ) చైర్మన్ గా ఆడారి ఆనంద్ ను నియామకం చేస్తూ బుధవారం ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ డెయిరీ చైర్మన్ గా, విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త గా వ్యవహరిస్తున్న ఆనంద్ కు ప్రభుత్వం సముచిత స్థానం కల్పించింది. తనపై ఉన్న విశ్వాసంతో ఏపీ ఎంఎస్ఎం డీసీ చైర్మన్ గా నియామకం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి, పార్టీ ముఖ్య నాయకులు వై వి సుబ్బారెడ్డి కి, విజయసాయి రెడ్డి కి, సజ్జల రామకృష్ణారెడ్డి కి, గుడివాడ అమర్నాథ్ కు ఆడారి ఆనంద్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్ మాట్లాడుతూ, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

క్షతగాత్రులకు బెటాలియన్ బృందం వైద్య సేవలు

విశాలాంధ్ర - తగరపువలస: ఆటో బైక్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి పందలపాక 56వ బెటాలియన్ వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందజేశారు. మండలంలోని పందలపాక వద్ద బుధవారం ఆటో -బైక్ ఢీకొన్న ప్రమాదంలో భీమన్నధర పాలెం గ్రామానికి చెందిన శ్రీనివాస నాయుడుకు తీవ్ర గాయాలు కాగా పందలపాక 56వ బెటాలియన్ వైద్య బృందం ఏ ఎస్ ఐ లీల, ఎస్ఎంఓ క్రాంతి కుమార్ తోట ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం విశాఖపట్నం పంపించారు. సకాలంలో వైద్య సేవలు అందించిన బెటాలియన్ వైద్య బృందాన్ని పలువురు ప్రశంసించారు.

మహిళ అంటే మహాశక్తి

విశాలాంధ్ర - రాంబిల్లి: రూరల్ యూత్ డెవలప్మెంట్ సొసైటీ ఫిష్ కాన్ నెట్వర్క్ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 2020 నుండి ఈనాటి వరకు టైలరింగ్ ఎంబ్రాయిడింగ్, విశిష్టత సేవలందించిన వై లావణ్యని ఘనంగా సన్మానించారు. ఆర్ వై డి ఎస్ కార్యదర్శి ఎస్ నూకరాజు మాట్లాడుతూ విద్య, వైద్యం, స్కిల్ డెవలప్మెంట్,ఆధ్యాత్మిక పర్యావరణం వంటి కార్యక్రమాలు ప్రారంభించిన ఈమె ముందుండి నడిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో"సమరసత సేవా ఫౌండేషన్" సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, బిజెపి రాష్ట్ర కిషన్ మోర్చా కార్యవర్గ సభ్యులు డి వి గోవిందరెడ్డి, వై ఎస్ ఆర్ సి పి వాడ నరసాపురం గ్రామ కార్యదర్శి సిహెచ్ గగన్, ఫిష్కాన్ నెట్వర్క్ ప్రతినిధులు ఎస్ శ్రీనివాసరావు,వై చక్రి,పి.అప్పారావు,రాంబిల్లి,ఎస్ రాయవరం నక్కపల్లి మండలాల మత్స్యకార మహిళా ప్రతినిధులు, విశ్వ వాణి సంగతి ట్రైలరింగ్ శిక్షణ సభ్యులు ఆర్ వై డిఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి రీజినల్ డైరెక్టర్ సయ్యద్ భషీర్ అహ్మద్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉందన్నారు. కావున మహిళల భద్రత మహిళల సంరక్షణ సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అయితే మహిళలు తమంతట తామే ఉన్నత స్థాయికి ఎదిగి సమాజంలో ప్రత్యేకమైన స్థానం పొందాలి అంటే ఆరోగ్యం, విద్య తప్పనిసరి అని అందరికీ సూచించారు. రెండు సంవత్సరాల లోపు ఎక్కువ శాతం శిశు మరణాలు జరుగుతున్నాయని, ఇంటి ఇల్లాలు గ్రామంలో ఆశా వర్కర్, సిహెచ్ డబ్ల్యు, అంగన్వాడి కార్యకర్తల సలహా, సూచనలతో మాతా శిశు మరణాలను తగ్గించాలని ఆయన కోరారు.

హుకుంపేట: మహిళల హుక్కులు, చట్టాలపై అవగాహన లేక గ్రామాల్లో మహిళలు వంటింటికై

పరిమితమైయ్యారని పారా స్వచ్ఛంద సంస్థ జిల్లా సమన్వయ కర్త కృష్ణారావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా పెదగరువు బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు మహిళలు సాధించే అంశాలపై అవగాహనలు కల్పించి, హ్యాపి ఉమెన్స్ డే గోడపత్రికను ఆవిష్కరించారు. స్థానిక జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపల్ సింహాచలం నాయుడు మండలంలో మహిళ ఉద్యోగులకు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న మహిళలకు చట్టాలపై అవగాహలేక గ్రామాలకే పరిమితం మైయ్యారని పేర్కొన్నారు. మహిళల్లో అనేకులు ఉన్నత శిఖరాలకు చేరుకొని మంచి ప్రతిభవంతులుగా ఉన్నారని, ప్రతి అభివృద్ధి పనుల్లో, రాజకీయాల్లో, ఉన్నత శాఖల్లో, పోలీస్ అధికారుల్లో మహిళలు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళ అంటే మహాశక్తి అని ప్రస్తుత మహిళలు రుజువు చేశారని పేర్కొన్నారు. గ్రామాల్లో, పల్లెల్లో మహిళలు వారిని ఆదర్శంగా తీసుకొని తన వంతు గుర్తింపు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వలువురు మహిళలు విద్యార్థిణులు తదితరులు పాల్గొన్నారు.

జికేవీధి: జికేవీధి మండలం అల్లూరి గిరిజన యువజన రైతు మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి విజయ్‌రాణి ఆర్థిక సాయంతో కొర్రపల్లి ఎర్రగడ్డ వీరవరం, చీపురుగొంది గ్రామాలకు మహిళలకు అల్లూరి సీతారామరాజు జిల్లా యువజన రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు ముక్కలి కళ్యాణి దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముక్కలి కళ్యాణి మాట్లాడుతూ మహిళలే మహోన్నతమైన శక్తి రూపాలు మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జికేవీధి మండలం టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు, మాజీ ఎంపిటిసి ఎంపిటిసి అంపురంగి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చోడవరం: మహిళల జీవితాల్ని విధ్వంసం చేస్తూ, శ్రామిక ప్రజల కష్టార్జితాన్ని దోచుకుంటున్న పాలకుల

నూతన మద్యం పాలసీల పై అంతర్జాతీయ మహిళా పోరాట దినంగా మార్చి 8 స్ఫూర్తిని స్వీకరించేందుకు స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యంలో బుదవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా పోరాట దినం సందర్భంగా స్థానిక అంబేద్కర్ భవనంలో స్త్రీ విముక్తి సంఘటన ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఓ వి వి ఎస్ లక్ష్మీ కుమారి అధ్యక్షతన ప్రజాసంఘాల వారితో సమావేశమయ్యారు. నిర్వంచించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఎక్కడపడితే అక్కడ మద్యం ఏరులై ప్రవహించేటట్లు చేసి, నూతన్ మద్యం పాలసీని ప్రభుత్వాలు అమలు చేస్తూ ప్రజల జీవితాలను చీకటి కోరల్లోకి నెట్టివేస్తున్నాయన్నారు. మార్చి 8 పోరాట స్ఫూర్తితో ఈ దుర్మార్గమైన ప్రభుత్వాల మద్యం పాలసీ పై పోరాడాలన్నారు. నేటి ఆర్థిక సామాజిక రాజకీయం పరిస్థితుల్లో మహిళలు అడుగడుగునా లైంగిక వేధింపులకు అత్యాచారాలకు వివక్షకు గురవుతున్నారని, దీనిని ప్రజా చైతన్యంతోనే ఎదుర్కోవాలని జనసాహితి విశాఖ జిల్లా సభ్యులు రవిశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవాడ భవన నిర్మాణ కార్మికుల మహిళా సంఘం కార్యదర్శి బియ్యపు దేవుడమ్మ, బానయ కోనేరు పేదల మహిళా సంఘం కార్యదర్శి కె. కల్పన, పార్వతి, బానయ విద్యార్థినులు, ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు. వైజాగ్ ఏజ్ కేర్ ఫౌండేషన్,,ప్రేమ సమాజం చోడ వరం ఆధ్వర్యం లో ఏజ్ కేర్ ఫౌండేషన్, ఆర్క్ విశ్వ శాంతి మాక్స్, ఆర్ ఆధ్వర్యంలో ప్రేమ సమాజంలో చోడవరం అధ్యక్షురాలు దామునావల్లి కోరుకొండ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన మహిళ దినోత్సవం లో పాల్గొన్న ముఖ్య అతిథిగా ఆచార్య ముర్రు ముత్యాల నాయుడు పాల్గొన్నారు. సీపీఐ అప్పల రాజు,బొగ్గు శ్యామల ప్రసంగించారు.

చింతూరు: మహిళా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా ఉపాధ్యాయ అధ్యక్షురాలు ముర్రం కవిత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలకు విద్య యొక్క ప్రాధాన్యతను, మహిళల హక్కులు, చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని, వివక్షతను తొలగించాలని, మహిళల పై జరుగుతున్న అఘాయిత్యాలు, మహిళలకు సమానత్వం కల్పించాలని ప్రస్తావించారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ముఖ్య అతిధులకు మెమొంటోలు అందించారు. ఈ కార్య క్రమంలో చింతూరు ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి సుజాత, చింతూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి గైనకాలజిస్ట్ శశికళా దేవి, ఐద్వా జిల్లా కార్యదర్శి పద్మావతి, సీడీపీవో విజయ గౌరీ, ఐద్వా మండల కార్యదర్శి ముర్రం రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆదానీ డొల్ల కంపెనీలపై నిజాలను నిగ్గు తేల్చాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఆదానీ డొల్ల కంపెనీలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి నిజాలను నిగ్గు తేల్చాలని పీసీసీ డెలిగేట్ జగతా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు స్థానిక స్టేట్ బ్యాంకు వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడి, ఆదానీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జగతా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదానీ డొల్ల కంపెనీల్లో ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, ఎస్‌బిఐ వంటి ఆస్తులను పెట్టుబడులు పెట్టడం ద్వారా ప్రజా ధనం స్వాహా చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు కట్టబెడుతూ ప్రధాని పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గారా సూర్యారావు, పట్టణ అధ్యక్షుడు పోలవరపు అప్పలరాజు, కర్రి హేమంత్, ఎన్ఎస్‌వి సత్యనారాయణ, కువల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీతంరాజును గెలిపించుకుందాం

విశాలాంధ్ర - హుకుంపేట: ఉత్తరాంధ్రా పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్ఆర్‌సిపి బలపరచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంకు చైర్మెన్ కిల్లో రామకృష్ణా, నాయకులు బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలోని ములియపుట్టు పంచాయతీ కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనార్లు డి.బాలరాజు, వి.దివ్యభారతీ, సింహాచలం, నాయకులు చెట్టి రవింద్రబాబు, కే కేశవరావుపడాల్, పి.గనేష్, సోమన్న, సూర్యప్రకాష్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీ తరపున పోటీ చేస్తున్న సీతం రాజు సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో

గెలిపించాలని కాశీ పట్టణంలోని పట్టభద్రులను బుధవారం స్థానిక ఎంపీపీ శెట్టి నీలవేణి కలిసి కోరారు. విద్యావంతులు విజ్ఞతతో ఆలోచించి ప్రభుత్వ పథకాలు సంక్షేమం మరింత ముందుకు వెళ్లేందుకు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు కోఆప్షన్ సభ్యుడు షేక్ మదీనా తదితరులు పాల్గొన్నారు.

భీమా జ్యువలరీలో లక్కీడ్రా విజేతల ఎంపిక

విశాలాంధ్ర - విశాఖ సిటీ: నగరంలోని బీమా జ్యువెలరీ సంస్థ హాలో నిర్వహించిన లక్కీ డ్రా కీ సంబంధించి విజేతలను ఎంపిక చేశారు మొదటి బహుమతి విజేత సి హెచ్ మేఘన (హ్వొండా ఆక్టీవ), రెండవ బహుమతి విజేత ఎస్. ఎస్. ఏ శాస్త్రి (శాంసంగ్ రెఫ్రిజిరేటర్ 225 లీటర్), మూడవ బహుమతి విజేత హరీష్ పాత్రుడు (ఎల్.ఈ.డీ. టీవీ.) లను గెలుపొందారు. భీమ వ్యవస్థాపకులు లక్ష్మి నారాయణ బట్టర్ మూడవ కుమారుడు అయిన డాక్టర్ బి గోవిందన్ (చైర్మన్) చేతుల మీదుగా బహుమతులు తీయడం జరిగింది. ఈ కార్యక్రమములో రోహిత్ కృష్ణ (సి.ఈ.ఓ.), ఆర్.శ్రీనివాసు (ఫైనాన్స్) హెడ్), విశాఖపట్నం బ్రంచ్ మేనేజర్, సహాయ బ్రంచ్ మేనేజర్ పాల్గొన్నారు.

నక్సల్స్ అమర్చిన ఐఈడి ప్రెషర్ బాంబు పేలి యువకుడు మృతి

విశాలాంధ్ర. చింతూరు: చత్తీస్గడ్ రాష్ట్రంలోని కాంకేరు జిల్లాలో బుధవారం ఉదయం పోలీసుల లక్ష్యంగా మావోయిస్టు అమర్చిన ప్రెజర్ ఐడి బాంబు పేలిన ఘటనలో ఒక యువకుడు దుర్మరణం పాలయ్యాడు. కాంకేర్ జిల్లా ఎస్పీ సులభ్ సింహ తెలిపిన కథనం ప్రకారం కొర్ర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖైంసాగావ్ గ్రామ సమీపంలో మావోయిస్టులు పోలీసులను లక్ష్యంగా చేసి రోడ్డుపై అమర్చిన ఐడి ప్రెషర్ బాంబు పే లడంతో కానా గ్రామ నివాసి వీరేష్ మండావి (28) మృతి చెందాడు. బుధవారం హెూలీ పండుగ కావడంతో స్నేహితులతో కలిసి సరదాగా గడుపుదామని బైక్ తీసుకొని పక్కనే ఉన్న మురుగం అనే పల్లెటూరుకు వెళుతుండగా మార్గమధ్యంలో బైకును నిలిపి రోడ్డు పక్కకు వెళ్లి మూత్ర విసర్జన చేస్తున్న క్రమంలో అప్పటికే భూమిలో అమర్చిన ప్రెషర్ బాంబు యువకుడు కాలు తగిలి పేలిపోయింది. అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. గతంలో ఇదే తరహాలో అనేకమంది అమాయకులు ప్రెషర్ బాంబు బారినపడి మృతి చెందారని తెలిపారు. మృతదేహాన్ని జిల్లా కేంద్రానికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

వైభవంగా హోలీ పర్వదినం

విశాలాంధ్ర - చింతపల్లి: రంగుల హెూలీని తాజంగి ప్రజలు హెూలీ పర్వదినాన్ని బుధవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ప్రతి ఏటా వసంత కాలంలో హిందువులు జరుపుకునే ఈ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. నేపాల్, బంగ్లాదేశ్, అదేవిధంగా ప్రవాస భారతీయులు కూడా జరుపుకునే ఈ పర్వదినాన్ని తాజంగి వాసులు కూడా ఘనంగా జరుపుకున్నారు. భారతదేశంలోని పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌లలో హెూలీకి బసంత ఉత్సవ్ అని నానుడి. హెూలీ వస్తుందంటే దేశమంతా దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పర్వదినాలలో ఈ హెూలీకి ప్రత్యేక స్థానం ఉంది. ఈ పర్వదినం సత్య యుగం నుంచి జరుపుకుంటున్నట్లు హిందూ పురాణాల ద్వారా తెలుస్తుంది. హెూలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం. హెూలీని హెూలికా పూర్ణిమ అని కూడా వ్యవహరిస్తారు. ప్రతి ఏటా ఫాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున జరుపుకునే ఈ పండుగను హెూలీ, కాముని పున్నమి, డోలికోత్సవం అని కూడా పిలుస్తారు. ప్రతి ఏటా మార్చి 8న మండలంలోని తాజంగి గ్రామంలో అంగరంగ వైభవోపేతంగా ఈ ఉత్సవాన్ని జరుపుకోవడం పరిపాటి. వంగదేశంలో డోలికోత్సవం జరుపు కోవడం, ఆరోజు కృష్ణుడు గోపికలతో కలిసి బృందావనంలో, పువ్వులు రంగులతో ఈ ఉత్సవాన్ని జరుపుకున్నట్లుగా భావిస్తారు. ఇలా రంగులు రాసుకుని, పూలు జల్లుకోవడం ద్వారా ప్రేమ, సౌభాగ్యాలు వెల్లి విస్తాయని ప్రతి ఒక్కరూ నమ్ముతారు. అందులో భాగంగానే తాజంగి గ్రామంలో రాధాకృష్ణుల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఏర్పాటు చేసిన ఎత్తైన టవర్ ను గ్రామస్తులు అశేషంగా తరలివచ్చిన భక్తుల నడుమ కాల్చారు. ఈ సందర్భంగా ఆ టవర్ పై కట్టిన జెండా ను అందుకునేందుకు ప్రజలు పోటీపడ్డారు. ఆ పోటీలో రాజేంద్రపురం గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఆ జెండాను అందుకోవడంతో ఆయనను గ్రామంలో గౌరవప్రదంగా ఊరేగించారు. ఆ జెండా పడిన వైపు పాడిపంటలు, సకల శుభాలు సంప్రాప్తిస్తాయని ఈ ప్రాంతీయుల ప్రగాఢ విశ్వాసం తమ పూర్వీకుల నుండి ఆచారంగా ఈ పర్వదినాన్ని జరుపుకుంటున్నామని గ్రామస్తులు ముఖ్యంగా బీటాలైన్ వాసులు తెలిపారు.

నేను సైతం ఫౌండేషన్
ఉద్యోగ శిక్షణ కోర్సులకు దరఖాస్తులు

విశాలాంధ్ర - కొయ్యూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యంలోనే కాకుండా మైదాన ప్రాంతాల్లో సైతం అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ మరో అడుగు ముందుకు వేశారు. ఏజెన్సీ ప్రాంతంలో చదువుకొని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా దృష్టి సారించారు. దీనిలో భాగంగా నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 నుండి డిగ్రీ వరకు విద్యార్హతలు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా సంకల్పించారు. దీనిలో భాగంగానే నిరుద్యోగ యువతకు రెండు నెలలపాటు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించడమే ధ్యేయంగా పలు కంపెనీల ప్రతినిధులతో చర్చించి ఒప్పించినట్లు శివప్రసాద్ తెలిపారు. టెక్నికల్ గా ఫైర్ సేఫ్టీ మరియు ఇండస్ట్రియల్ వెల్డింగ్, ఫైర్ సేఫ్టీ ట్విట్టర్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లుగా తెలిపారు. విశాఖపట్నంలో నిర్వహించే శిక్షణ సమయంలో ఉచిత వసతి భోజన సదుపాయం కల్పించబడునన్నారు. శిక్షణానంతరం సర్టిఫికెట్లతో పాటు ఉద్యోగ అవకాశం

కల్పించబడునని శివప్రసాద్ వివరించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

దారకొండ వైద్యాధికారిణి డాక్టర్ హిమబిందుకు సత్కారం

విశాలాంధ్ర - సీలేరు: జికెవీధి మండలం దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డికె.హిమబిందు మంచి వైద్యురాలిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్ హిమబిందుని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణలు ఘనంగా సత్కరించారు. దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రోగులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందిస్తున్నారు. ఆమె సేవలను అభినందిస్తూ గత ఏడాది రాష్ట్ర ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ నివాస్ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ తనది అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలోని సరుగుడు గ్రామమని, తండ్రి స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగం చేయడం వల్ల ప్రాథమిక, ఉన్నత విద్య, ఇంటర్ ఉక్కునగరంలోనే పూర్తి

చేశానన్నారు. 2021 జూన్ 9న చింతపల్లి సిహెచ్‌సిలో ఎస్ఎన్‌సియూ వైద్యాధికారిగా చేరానని, 2022 అక్టోబర్ 26న పర్మినెంట్ వైద్యాధికారి పోస్టు వచ్చిందన్నారు. ఏజెన్సీలో పని చేయాలనే ఆశతో దారకొండ పిహెచ్‌సిని ఎంపిక చేసుకున్నానని, ప్రస్తుతం ఇక్కడే సంతృప్తికరంగా పని చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యకుమారి, చింతపల్లి సిడిపిఒ రమ్య పాల్గొన్నారు.

విశాఖ రాజధాని కోసం విజ్ఞతతో ఆలోచించండి

వైసీపీ నగర అధికార ప్రతినిధి యతిరాజుల

విశాలాంధ్ర - పెందుర్తి: విశాఖ నగరాన్ని ఏపీ రాజధానిగా ప్రకటించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పట్ల ఉత్తరాంధ్ర పట్టభద్రులు విజ్ఞత ప్రదర్శించాలని వైసీపీ నగర అధికార ప్రతినిధి, నాయుడు తోట హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు యతిరాజుల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా, జీవీఎంసీ 94 వ వార్డు అప్పలనర్సయ్య కాలనీలో బుధవారం ఆయన ప్రచారం చేసారు. పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం వైసీపీకి మద్దతివ్వాలని కోరారు. జగన్మోహనరెడ్డి బలపరిచిన సీతంరాజు సౌమ్యుడు, విద్యావంతుడని మొదటి ప్రాదాన్యత ఓటును ఆయనకే వేయాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయుకులు కంచిపాటి జగదీశ్, దువ్వాకుల ప్రకాశ్, కూన రామారావు, యతిరాజుల రవితేజ, వంకర అప్పారావు, చిన అప్పారావు, యాళ్ల పాపారావు, నామాల అప్పారావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాసులు కురవని గ్లోబల్ సదస్సు సినిమాకి 250కోట్లు ఖర్చు

టీడీపీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్

విశాలాంధ్ర - అనకాపల్లి: నేతి బీరకాయలో నెయ్యి ఎలా ఉండదో గ్లోబల్ పెట్టుబడి దారుల సదస్సులో గ్లోబల్ అనే పదానికి అర్థమే ఉండదని మూడు నాలుగు తేదీల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్వహించిన సదస్సు బట్టి అర్థమవుతుందని మాజీ శాసన మండల సభ్యులు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. ఈ సదస్సులో విదేశీ పారిశ్రామికవేత్తలు ఎవరు హాజరు కానప్పుడు దానిని ఎలా గ్లోబల్ సదస్సు అని ఎలా పిలుస్తారని ధర్మ సందేహం కలుగుతుందని, పరిశ్రమల మంత్రి అమర్నాథ్ రోజుకో మాట వారానికో కథ చెపుతున్నారు. ఇప్పటికైనా నిజాయితీగా ఉండాలని జగదీష్ హితవు పలికారు.గ్రీన్ ఎనర్జీ పేరుతో పెట్టుబడులను ప్రకటించిన అరబిందో, ఇండోసోల్, శిరిడి సాయి, ఏకోరెన్ వంటి నాలుగైదు సంస్థలు కూడా జగన్ రెడ్డి ఆస్థాన సంస్థలే అన్న విషయం జగమెరిగిన సత్యం అని అదే విధంగా రెండు లక్షల 35 వేల కోట్లకు పైగా కుదుర్చుకున్నట్లు ప్రకటించిన ఒప్పందాలు కూడా పాతవేనని, అందుకే ఎన్టిపిసి ప్రముఖులు ఎవరు కూడా హాజరు కాలేదు అన్నారు. గతంలో చేసుకున్న ఒప్పందాలను దావోస్లో జరిగిన ఒప్పందాలను కూడా విశాఖలోనే మళ్లీ ప్రకటించి మొత్తం పద మూడు లక్షల కోట్ల మేరకు

ఒప్పందాలు జరిగాయని గోరంతలు కొండతలు చేసి చెప్పుకోవడం హాస్యస్పదం అని మొత్తం మీద ఈ సదస్సులో అక్షింతలే తప్ప చదివింపులు లేవని అర్థమవుతుందన్నారు. ఈ ఒప్పందాలలో ప్రకటించిన పెట్టుబ డులు ఎప్పుడు కార్యరూపం దాలుస్తాయో జగన్ రెడ్డి అయినా నిజాయితీగా స్పష్టం చేయాలని కనీసం ముఖ్యమంత్రి సొంత జిల్లాలో శంకుస్థాపన చేసిన పథకాలైన ఎప్పుడు పూర్తవుతాయో ఆయనే వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డాక్టర్ నారాయణ రావు, పట్టణ కార్యదర్శి కోట్ని రామకృష్ణ దొర పాల్గొన్నారు.

ఊట నీటిని వినియోగంలోకి తీసుకురండి

విశాలాంధ్ర - చింతపల్లి: ఊట చెక్క రాయి వీధిలో గల ఊట నీటిని సద్వినియోగంలోకి తీసుకురావాలని చింతపల్లి గ్రామస్థులు కోరుతున్నారు. స్థానిక ఐటీడీఏ క్వార్టర్స్, టీచర్స్ కాలనీ సమీపంలోని కొండమీద ఊటచెక్క రాయి వీధి ఉంది. అక్కడ ఉన్న ఊట నీరు నిత్యం పారుతూ ఆ ప్రాంతంలో నీటి సమస్య లేకుండా ఉంటుంది. ఆరు గృహాలు మాత్రమే కలిగి ఉన్న ఆ గ్రామం చింతపల్లికి కూత వేటు దూరంలోనే ఉంది. మండల కేంద్రంగా, ఒకప్పుడు అసెంబ్లీ నియోజక వర్గంగా, మేజర్ పంచాయతీగా ఉన్న చింతపల్లి పెరిగిన జనాభా కారణంగా నేడు నీటి సమస్యతో సతమతం అవుతుంది. ఆ సమస్యను తీర్చేందుకు పాలకులు, గ్రామీణ నీటి పారుదల అధికారులు సర్వ శక్తులూ ఒడ్డుతున్నా సమస్య పరిష్కారం కానీ పరిస్థితి. అటువంటి కష్ట తర, క్లిష్టమైన పరిస్థితులలో ఈ చెక్క రాయి ఊట జలం కల్పతరువులా కనిపించింది. నిత్యం పారే ఈ ఊట జలాన్ని దుర్వినియోగం కాకుండా ట్యాంకులు నిర్మించి నీటిని పొదుపు చేస్తే మండల కేంద్రంలో నీటి సమస్య పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని, ఆ దిశగా పాలకులు, అధికారులు, చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. వేసవికి నెల రోజుల ముందు నుండే మండల కేంద్రంలోని పలు వీధులలో నీటి ఎద్దడి ఏర్పడింది. వీధికొలాయిలు పనిచేయక నీటి సమస్యతో మహిళలు నానా ఇబ్బందులూ పడుతున్నారు. రాబోయే రోజుల్లో నీటి కోసం ఇంకెన్ని ఇబ్బందులు ఎదుర్కోవాలో అని గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికే వీధి కొళాయిలలో నీరు సరఫరా నిలిచిపోవడంతో పంచాయితీ, గ్రామీణ నీటిపారుదల శాఖ ట్యాంకర్ల ద్వారా అందించే నీటిపై ఆధారపడటం, అవి కాస్త కుటుంబ అవసరాలకు సరిపోక పోవడంతో స్థానికులు ప్రజాప్రతినిధులు, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు అధికారులు, పాలకులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాలని, అదే క్రమంలో మేజర్ పంచాయతీ పరిధిలోని ఊట చెక్కరాయి వీధిలో సహజంగా ఏర్పడిన ఊట వద్ద నీటి ట్యాంకులు నిర్మాణం చేపడితే చింతపల్లిలో నీటి నివారణకు పరిష్కారం లభించే అవకాశం ఉంది. ప్రజా ప్రతినిధులు, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, జిల్లా కలెక్టర్ లు ఇటువంటి అనువైన ప్రాంతాలను గుర్తించి నీటి ట్యాంకు నిర్మాణం చేపట్టి నీరు నిలువ చేయడమే కాకుండా ప్రజలకు ఎప్పటికప్పుడు నీటి కొరత లేకుండా అందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

రహదారి ఇలా...మా ప్రయాణం ఎలా

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: మండలంలోని జడ్డంగి నుండి గొబ్బులమడుగు మీదుగా డి భీమవరం వెళ్లే రహదారి రాళ్లుతేలి నడవడానికి కూడా అవకాశం లేని విధంగా తయారైందని అత్యవసర పరిస్థితులలో కొండపై ఉన్న గ్రామస్తులు ఈ రహదారి గుండా ప్రయాణం చేయలేకపోతున్నారని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు అన్నారు. ఆయన బుధవారం రహదారిని పరిశీలించి మాట్లాడారు. 2013లో సుమారు రూ 7 కోట్లతో ఉపాధి హామీ, ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో ఈ రహదారి నిర్మాణ పనులు చేపట్టగా ఫారెస్ట్ అనుమతులు లేవని అడ్డంకులు చెప్పడంతో నిర్మాణ పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయని తెలిపారు. పది సంవత్సరాలుగా రహదారి అధ్వాన స్థితికి చేరుకోవడంతో గొబ్బిలమడుగు గండి ప్రమాద భరితంగా మారి తరచూ వాహన ప్రమాదాలు జరిగి అనేకమంది గిరిజనులు గాయాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం

చేశారు. ఈ రహదారి జడ్డంగి నుండి అడ్డతీగల వెళ్లే వారికి దగ్గరగా ఉంటుందని, దీంతో ఎక్కువమంది వాహనదారులు ఇటుగా ప్రయాణిస్తున్నారని తెలిపారు, తక్షణం ఉన్నతాధికారులు స్పందించి రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని లేని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

సమాజ నిర్మాణంలో మహిళలే కీలకం

విశాలాంధ్ర - విశాఖపట్నం: మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా హెచ్‌సీజీ క్యూరీ సిటీ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో బీఆర్‌టీఎస్ రహదారిపై 2 కిమీ వాక్‌థాన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆత్మబలంతో ముందుకెళ్లడానికి కావాల్సిన శక్తి చదువుద్వారానే లభిస్తుందన్నారు. ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ వ్యవహారాల్లో ఎదురయ్యే పరిస్థితులను మహిళలు సమర్థవంతంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. మహిళలు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యానికి ఇచ్చే ప్రాధాన్యం వ్యక్తిగత ఆరోగ్యానికి ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. రోజులో కొంత సమయం వారి కోసం కేటాయించుకోవాలని అన్నారు. మహిళలను పురుషులతో సమానంగా చూడాలన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విశాఖపట్నం పోర్టు అథారిటీ అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. శాలిగ్రామపురం సాగరమాల కన్వేషన్స్‌లో జరిగిన మహిళా దినోత్సవానికి పోర్టు చైర్మన్ కె.రామమోహనరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆంధ్రా యూనివర్శిటి తెలుగు విభాగం ప్రొఫెసర్ అయ్యంగారి సితా రత్నం, శైలజలు ప్రత్యేక అహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోర్టు మహిళా ఉద్యోగినులు పలు సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. సామాజిక కోణంలో పలు స్కిట్ లను ప్రదర్శించారు. త్వరలో పదవీ విరమణ చేయనున్న సీనియర్ మహిళా ఉద్యోగినులను చైర్మన్ సన్మానించారు. మహిళా దినోత్సవం సందర్భంగా పోర్టులో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు చైర్మన్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పోర్టు చీఫ్ విజిలెన్స్ అధికారి పిఎస్ ఎల్ స్వామి పాల్గొన్నారు.

జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో

నేడు అన్ని రంగాలలో మహిళలే ముందున్నారని, వారు నిజజీవితంలో పోషించే పాత్రలు అమోఘమని, తల్లి, అక్క, చెల్లి, అవ్వతో పాటు మగవారితో తీసిపోని విధంగా సమానంగా అన్ని పాత్రలు పోషిస్తున్నారని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు కొనియాడారు. బుధవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా దినోత్సవం సందర్భంగా జివిఎంసి ఉద్యోగులు నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుక జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. అనంతరం జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, విశాఖ జిల్లా కలెక్టర్ సతీమణి నిహారిక మల్లికార్జున్, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, పర్యవేక్షణ అధికారి హెన్నా, తదితరులు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వారి సందేశాన్ని అందించారు. తదుపరి రెండు రోజులుగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన మహిళామణులకు విశాఖ జిల్లా కలెక్టర్ సతీమణి నిహారిక మల్లికార్జున్ చేతులు మీదగా బహుమతులు అందించారు.

దేవీపట్నం: అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని దేవీపట్నం మండలం

ఇందుకూరుపేట స్త్రీ శక్తి భవనం కార్యాలయంలో ఏపీఎం అంబటి సూరమ్మ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయం ఎదురుగా వెలుగు సిబ్బంది కనువిందుగా ముగ్గుతో స్త్రీ బొమ్మను వేశారు. అమ్మ కమ్మని పాటలతో సందడి చేశారు. అనంతరం సూరమ్మ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చిందని అన్నారు. మహిళలకు ముగ్గుల పోటీలు, కుర్చీలు ఆటలు, కబడ్డీ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, వీఓ లీడర్లు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 59వ వార్డు ములగాడ హౌసింగ కాలనీలో వున్న రైతు

మార్కెట్‌లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈఓ లక్ష్మి పార్వతి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళ రైతులు ఏరుకులమ్మ, లక్ష్మీ, మార్కెటింగ్ డైరెక్టర్ తోనంగి వెంకటరమణి పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి మండలంలోని బోర్నగూడెం ఆశ్రమ హైస్కూల్‌లో అంతర్జాతీయ

మహిళ దినోత్సవాన్ని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో పనిచేస్తున్న మహిళ సిబ్బంది వీరభవాని, సత్యవతి, ప్రేమమని లక్ష్మమ్మ, జ్యోతిలను శాలువాలు కప్పి నూతన వస్త్రాలు అందించి ఘనంగా సన్మానం చేసారు. ఓపెన్ స్కూల్ కోర్దినేటర్ బొడారపు కృష్ణ మాట్లాడుతూ మహిళలు ఇంకా కొన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని, అన్ని రంగాలలో మరింత ప్రగతి సాధించాలని కోరారు.

డుంబ్రిగూడ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై సంతోష్

కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ దినోత్సవ కేకును కట్ చేసి మహిళా పోలీసులకు పంచిపెట్టి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ప్రస్తుత సమాజంలో మహిళల పాత్ర చాలా కీలకమైనదని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

యస్.రాయవరం: మండలంలో అడ్డురోడ్డులో టిడిపి కార్యాలయంలో జిల్లా తెలుగు మహిళా కమిటీ ఆధ్వర్యంలో మహిళా కార్యకర్తలతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పలువురు జిల్లా మహిళా నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా టీడీపీ మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, ప్రధాన కార్యదర్శి సుకల

రమణ మ్మ, ఉపాధ్యక్షులు కళ్లెంపూడి హైమావతి, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి మహిళా ఇన్ చార్జ్ మళ్లపురెడ్డి రామకుమారి, మాజీ జడ్పీటీసీ సభ్యులు బొట్టా లక్ష్మి, శాంతమ్మ, పెదగుముల్వూరు సర్పంచ్ నాగరత్నం, మహిళా నాయకులు ఆకేటి శాంతి, కాసులమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: ఏఐఎఫ్ ఇండియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లుంగపర్తి పి హెచ్ సి పరిధిలో

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ముందుగా మహిళల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పిల్లల సంరక్షణ బాధ్యత మహిళలదన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల వ్యాధులపై మహిళలకు గ్రామాల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, ఆశ కార్యకర్తలు, మస్సీ మిత్రాలు, క్లస్టర్ కోఆర్డినేటర్ కెఅప్పలకొండ, మండల కోఆర్డినేటర్ ఎస్.సంపత్ పాల్గొన్నారు.

పద్మనాభం: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సందర్భంగా వివిధ రంగాలలో సేవలందించిన మహిళలకు ఘన సత్కారం చేశారు. విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రూపాకుల రవికుమార్, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నెహ్రూ

యువ కేంద్ర శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ ప్రకృతి చికిత్సలయము మహారాణి పేట సహకారంతో పాండ్రంగి పంచాయతీ కురపల్లిగ్రామం పద్మనాభం మండలం జరిగిన ఈ వేడుకలకు విశ్రాంత ఉపాధ్యాయురాలు డి సీతారత్నం పాల్గొని మాట్లాడారు. నేటి సమాజంలో స్త్రీ పాత్ర అత్యున్నతమైనదని రాజకీయ, సాంకేతిక, వైద్య విజ్ఞాన, పారిశ్రామిక శాస్త్ర అనేక రంగాలలో మహిళ తన వంతు పాత్రను నిర్వహిస్తూ దేశ అభివృద్ధి కోసం నిరంతరము కృషి చేస్తుందన్నారు. ఊహ మహంతి ప్రసంగిస్తూ దేశంలోని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించి అందరూ చదవాలి అందరూ ఎదగాలి అని నినాదంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె పూర్ణిమ, డాక్టర్ కె.హరిణి, ఎ.రోజా, లావణ్య, రాజీవ్ గాంధీ మానవ సేవ జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్, ఉప్పాడ అప్పారావు, రెడ్డిపల్లి శ్రీనివాసరావు, పాలూరి కృష్ణారావు, మహంతి అప్పల రమణ, పల్లాభరత్ కుమార్, కే శ్రీనివాస్, నీలం శెట్టి చిన్నయ్య, వెంకటేష్, ఎర్ని నాయుడు, శంకరు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి వస్తే పోలవరం నిర్వాసితులందరికీ నష్టపరిహారం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: టీడీపీ పార్టీ అధికారంలోకి వస్తే అందరికీ సమన్యాయం, పోలవరం నిర్వాసితులందరికీ నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని టీడీపీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి పేర్కొన్నారు. బుధవారం రేఖపల్లిలోని జెడ్పీటీసీ నివాసంలో రాష్ట్ర నాయకులు, బొర్ర నరేశ్ కుమార్, నియోజకవర్గ వాణిజ్య విభాగం నాయకులు బీరక సూర్య ప్రకాష్ రావు అధ్యక్షతన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రైతులను నిండా ముంచిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది వై.సి.పి. ప్రభుత్వమేనని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు పూర్తి స్థాయిలో నష్టపోయారని వారు స్పష్టం చేశారు. పోలవరం నిర్వాసితులకు తెలుగుదేశంపార్టీ

అధికారంలోకి వస్తే పూర్తి న్యాయం చేస్తోందని ఎవ్వరూ అధైర్య పడొద్దని వారన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో స్పష్టమైన ఆధిక్యంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ విజయ డంకా మోగించడం ఖాయమని వారన్నారు. ఈ కార్యక్రమములో మాజీ జెడ్పీటీసీ ముత్యాల రామారావు, చంద్రశేఖర్, సవలం రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హోలీ వేడుకలు

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: హోలీ పండుగను పురస్కరించుకుని స్థానిక మండలంలో యువత బుధవారం ఒకరికి ఒకరు రంగులు రాసుకుంటూ ఘనంగా హోలీ పండుగను జరుపుకున్నారు. మండల కేంద్రంలో యువతతో పాటు చిన్నారులు వీధుల్లో ఒకరికొకరు రంగు నీళ్ల పోసుకుంటూ సందడి చేస్తూ ఆనందంగా గడిపారు. పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతంలో సందర్శించిన పర్యాటకులు కూడా రంగులు పూసుకుంటూ హోలీ పండుగను జరుపుకున్నారు.

10న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - దేవీపట్నం: ఈ నెల 10న దేవీపట్నం మండల ప్రజా పరిషత్ పాలకవర్గ సమావేశం మండల అధ్యక్షులు కుంజం మురళీ అధ్యక్షతన మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ రత్న కుమారి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు పాలకవర్గ సభ్యులు ప్రజాప్రతినిధులు విధిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

పెట్రోల్ బంకుల నిర్వాహకుల ఎంపిక రద్దు

విశాలాంధ్ర - పాడేరు: ఐ.టి.డి.ఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులు నిర్వాహకుల ఎంపిక రద్దు చేస్తున్నామని ఐ.టి.డి.ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రోణంకి గోపాలక్రిష్ణ ఒక ప్రకటనలో బుదవారం వెల్లడించారు. అనంతగిరి, అరకువ్యాలి, ముంచింగిపుట్టు మండలాల్లో నూతనంగా నిర్మించిన పెట్రోల్ బంకుల నిర్వహణ కోసం ఎంపికకు సంబంధించి, హెచ్.పి.సి.ఎల్ వారు నిర్దేశించిన బ్యాంకు గ్యారంటీ 30 లక్షలుగా నిర్దేశించియున్నారు. స్థానిక గిరిజన యువతి, యువకులు తమకు అంత ఆర్థిక స్థోమత లేదు అని ఈ ప్రక్రియపై పలువురు అర్జీలు తెలపటంతో స్థానిక గిరిజన యువతి, యువకులు అభ్యర్ధనలను పరిగణలోకి తీసుకొని ఈ ప్రక్రియను రద్దు చేస్తూన్నామని తెలియజేసారు. దరఖాస్తులకు రుసుమును చెల్లించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్దులు తిరిగి వారి రుసుమును ఐ.టి.డి.ఏ కార్యాలయం వద్ద తీసుకోవలసినదిగా కోరారు.

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావును గెలిపించాలి

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం టీడీపీ ఆధ్వర్యంలో తాటపాల పంచాయతీలోని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు బలపర్చిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ డాక్టర్ వేపాడ చిరంజీవిరావును

గెలిపించాలని మాకవరపాలెం మండల టీడీపీ ఉపాధ్యక్షులు కేతిరెడ్డి చిరంజీవి ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గనిశెట్టి పరిహార కుమార్ స్వామి, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి కాలింగ చిరంజీవి, తాటపాల టీడీపీ సీనియర్ నాయకులు సుందరపు చిరంజీవి, ఐటిడిపి ఇన్‌చార్జ్ గోగుల కిరణ్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుకను తరలించే ప్రాంతాలను గుర్తించి ఇసుక రవాణా కాకుండా

దారులను మూసివేసినట్టు తెలిపారు. బూరుగు పాలెం పంచాయతీ పరిధిలోగల భూముల్లో ఇసుకను తరలిస్తున్నట్టు ఫిర్యాదు రావడంతో అక్రమ దారులను పూర్తిగా మూసివేసామన్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తూటిపాల, తాడపాల గ్రామంలో కూడా ఇసుకను అక్రమంగా రవాణా చేయకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

ఎస్టీ సెల్ జోనల్ ఇన్చార్జిగా కిముడు విశ్వ

విశాలాంధ్ర - పాడేరు: వైయస్సార్ కాంగ్రెసు పార్టీ విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి ఉత్తరాంధ్ర జిల్లాల ఎస్టీ సెల్ జోనల్ ఇన్చార్జిగా కిముడు శ్రీనివాస విశ్వ ప్రసాద్ నాయుడు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. పాడేరు నియోజకవర్గానికి చెందిన కిముడు

విశ్వను ఎస్టీ సెల్ జోనల్ ఇన్చార్జిగా నియామకం కావడం పట్ల ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, జెడ్పీటీసీ గాయత్రీ దేవి తదితరులు హర్షం వ్యక్తం చేశారు. తనకు సాయంకారాలు అందించి ప్రోత్సహించిన స్థానిక శాసనసభ్యులు పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి, ఎం పి మాధవి, పార్టీ పెద్దలు విజయసాయిరెడ్డి , రాష్ట్ర ఎస్ టీ సెల్ అధ్యక్షులు డా.వెంకటరత్నం, గోండెల్లి గ్రామ ప్రజలకూ,స్థానిక పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

విశాలాంధ్ర - చింతూరు: మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు తప్పవని చింతూరు యస్ ఐ యాదగిరి పేర్కొన్నారు. బుధవారం చట్టి జంక్షన్‌లో వాహన డ్రైవర్‌లకు, ద్విచక్ర వాహనదారులకు, ఆటో, ట్రాక్టర్ డ్రైవర్లలకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బది పాల్గొన్నారు.

అందుబాటులోకి ఎకో డాట్ ఫిఫ్త్ జన్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : భారతదేశంలో అలెక్స ఐదవ వార్షికోత్సవం పురస్కరించుకుని అమెజాన్ తమ పూర్తి సరికొత్త ఎకో డాట్ ఫిఫ్త్ జన్‌ను మెరుగైన ఆడియో, ఆల్ట్రాసౌండ్ మోషన్ డిటెక్షన్, ఉష్ణోగ్రత సెన్సార్, ట్యాప్ గెశ్చర్ కంట్రోల్‌తో విడుదల చేసింది. అత్యుత్తమ సౌండింగ్ ఎకో డాట్ ఫిఫ్త్ జన్ నిలుస్తుందని అమెజాన్ డివైసెస్ డైరెక్టర్ పరాగ్ గుప్తా చెప్పారు. ఇది స్పష్టమైన ఓకల్స్ అందించడంతో పాటుగా తమ గత తరాలతో పోలిస్తే రెట్టింపు బాస్‌ను అందిస్తుందని, అంతర్గతంగా నిర్మించిన అల్ట్రా సౌండ్ మోషన్ డిటెక్షన్ టెంపరేచర్ సెన్సార్‌తో ఇది వినియోగదారులు తమకు ఉపయుక్తమైన స్మార్ట్‌హోమ్ రొటీన్స్‌ను అనుకూలమైన ఎలక్ట్రనిక్స్ నుంచి స్వయంచాలకంగా గదిలోని దీపాలను గదిలో ప్రవేశించినంతనే స్విచ్ ఆన్ చేయడం మరియు గది మరీవేడిగా ఉంటే ఏసీలను స్విచ్ ఆన్ చేయడం వంటివి చేయవచ్చునన్నారు.